रजिस्ट्री सं. डि. २२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య. డి. 221

Price : Rs. 5-00
మూల్యము : రూ. 5-00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण

**EXTRAORDINARY**

అసాధారణ

भाग XVI अनुभाग 1

Part XVI Section 1

భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित

**PUBLISHED BY AUTHORITY**

ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

सं/-१ नई दिल्ली सोमवार २ जूलै १९९० ११ आषाड १९१२ शक खंड ५
No. 1 New Delhi Monday 2nd, July 1990 11th Ashad 1912 Saka Vol. 5
సంఖ్య. 1 న్యూఢిల్లీ సోమవారము 2వ జూలై 1990 11వ ఆషాఢ 1912 శక సంపుటము 5

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 25th October, 1989/3rd Kartik 1911 Saka

The Translations in Telugu of the following, namely :—

(1) The Protection of Civil Rights Act, 1955 (Act 22 of 1955), (2) The Cattle Trespass Act, 1871 (Act 1 of 1871) and (3) The Specific Relief Act, 1963 (Act 47 of 1963), are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ.
## (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ 25 అక్టోబరు, 1989/3వ కార్తీక 1911 శక

ఈ క్రింది చట్టములు, అనగా :—

(1) ది ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్టు, 1955 (1955లోని 22వ చట్టము) (2) ది కేటల్ ట్రెస్‌పాస్ యాక్టు, 1871 (1871లోని 1వ చట్టము) మరియు (3) ది స్పెసిఫిక్ రిలీఫ్ యాక్టు, 1963 (1963లోని 47వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారముక్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములు ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠము లైనట్లు భావించవలెను.

# నిర్దిష్ట పరిహార చట్టము, 1963
## (1963 లోని 47 వ చట్టము)

(13 డిసెంబరు, 1963.)

కొన్ని రకముల నిర్దిష్ట పరిహారములకు సంబంధించిన శాసనమును వివరించి సవరించుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క పదునాల్గవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది :

## భాగము—1

## ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును నిర్దిష్ట పరిహార చట్టము, 1963 అని పేర్కొనవచ్చును.

(2) ఇది జమ్మూ, కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారతదేశమునకు విస్తరించును.

(3) ఇది కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయు తేదీన [1] అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, సందర్భోచితముగా అర్థము మారిననే తప్ప—

(ఎ) "బాధ్యత" లో శాసనము ద్వారా అమలుపరచదగు ప్రతి కర్తవ్యము చేరియుండును ;

(బి) "సెటిల్ మెంటు" అనగా, [భారత ఉత్తరాధికార చట్టము, 1925 (1925 లోని 39 వ చట్టము) లో నిర్వచింపబడినట్లు, వీలునామా లేక అనుబంధ వీలునామా మినహా] స్థిర, చరాస్తులయందలి ఉత్తరోత్తర హితముల యొక్క గమ్యమును, లేక సంక్రమణమును పరిష్కారము చేయు లేక పరిష్కారము చేయుటకు కరారుచేసికొనిన లిఖితపత్రము అని అర్థము ;

(సి) "ట్రస్టు" నకు భారత ట్రస్టుల చట్టము, 1882 (1882 లోని 2 వ చట్టము) యొక్క 3 వ పరిచ్ఛేదములో ఏ అర్థము కలదో ఆ అర్థమే ఉండును; మరియు అందు ఆ చట్టమునందలి 9 వ అధ్యాయము యొక్క భావములో ట్రస్టు స్వభావముగల బాధ్యత చేరియుండును ;

(డి) "ట్రస్టీ" లో ఆస్తిని ట్రస్టుగ కలిగియుండు ప్రతి వ్యక్తియు చేరియుండును ;

(ఇ) ఇందు ఉపయోగింపబడి నిర్వచింపబడనట్టివై భారత కాంట్రాక్టు చట్టము, 1872, (1872 లోని 9 వ చట్టము) లో నిర్వచింపబడిన ఇతర పదములు, పద బంధములన్నియు ఆ చట్టములో వాటికి ఈయబడిన అర్థములనే క్రమముగా కలిగియుండును.

---

[1] 1వ మార్చి 1964, అధిసూచన సంఖ్య యస్.ఓ.189, తేదీ 13-1-1964 భారత రాజపత్రము, భాగము-II, పరిచ్ఛేదము 3(ii), 214 పుట చూడుము.

3. ఇందలి నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప.— వ్యావృత్తులు.

(ఎ) ఏదేని కాంట్రాక్టు క్రింద నిర్దిష్ట నిర్వర్తన పరిహారమునకు గాక ఏదేని ఇతర పరిహారమునకు ఎవరేని వ్యక్తికి గల హక్కును దేనినైనను లేకుండునట్లు చేయునదిగా గాని,

(బి) దస్తావేజులపై, భారత రిజిస్ట్రీకరణ చట్టము, 1908 (1908లోని 16వ చట్టము) యొక్క వర్తింపునకు భంగము కలిగించునదిగా గాని,

ఈ చట్టములోనిదేదియు భావింపబడరాదు.

4. నిర్దిష్ట పరిహారమును వ్యక్తిగత సివిలు హక్కులను అమలుపరచుటకు మాత్రమే మంజూరు చేయవచ్చును; కేవలము శిక్షా శాసనమును అమలుపరచుటకు మంజూరు చేయరాదు. నిర్దిష్ట పరిహారమును వ్యక్తిగత సివిలు హక్కులను అమలు పరచుటకు మాత్రమే మంజూరు చేయవలెను శిక్షా శాసనములను అమలు పరచుటకు మంజూరు చేయరాదు.

## భాగము - 2

## నిర్దిష్ట పరిహారము

### అధ్యాయము—1

### ఆస్తియొక్క స్వాధీనమును తిరిగిరాబట్టుకొనుట

5. నిర్దిష్ట స్థిరాస్తి స్వాధీనమునకు హక్కుగల వ్యక్తి సివిలు ప్రక్రియా స్మృతి, 1908 (1908లోని 5వ చట్టము) యందలి నిబంధనలననుసరించి ఆ ఆస్తిని తిరిగి రాబట్టుకొనవచ్చును. నిర్దిష్ట స్థిరాస్తిని తిరిగి రాబట్టుకొనుట

6. (1) ఏ వ్యక్తియైనను తన సమ్మతి లేకుండ, తగు శాసన సరళిలోగాక అన్యథా, స్థిరాస్తి స్వాధీనమునుండి తొలగింపబడినచో, అతడుగాని అతని ద్వారా క్లెయిముచేయు వ్యక్తి ఎవరైనగాని దావాచేసి, అట్టి దావాలో ఏదేని ఇతర హక్కుమూలము ఆధారముగా వాదము పెట్టబడినప్పటికిని, అట్టి స్థిరాస్తి స్వాధీనమును తిరిగిరాబట్టుకొనవచ్చును. స్థిరాస్తి స్వాధీనము నుండితొలగింపబడిన వ్యక్తిచేదావా.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద—

(ఎ) స్వాధీనము నుండ తొలగింపబడిన తేదీనుండి ఆరు మాసములు గడచిన పిమ్మట; లేక

(బి) ప్రభుత్వముపై

ఏ దావాయైనను తేబడరాదు.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద తేబడిన ఏ దావాలోనైనను ఈయబడిన ఏదేని ఉత్తరువు, లేక డిక్రీపై ఎట్టి అపీలుగాని ఉండరాదు; అట్టి ఏదేని ఉత్తరువును, లేక డిక్రీని గూర్చి పునర్విలోకనమును దేనిని అనుమతించరాదు.

(4) ఏ వ్యక్తికైనను, అట్టి ఆస్తిపై తనకుగల హక్కుమూలమును స్థాపించుకొని, ఆస్తి స్వాధీనమును తిరిగి రాబట్టుకొనుటకై దావా వేయుటకు ఈ పరిచ్ఛేదములోనిదేదియు అడ్డురాదు.

7. నిర్దిష్ట చరాస్తి స్వాధీనమునకు హక్కుగల వ్యక్తి, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 (1908లోని 5వ చట్టము) యందలి నిబంధనల ననుసరించి ఆ ఆస్తిని తిరిగి రాబట్టుకొనవచ్చును. నిర్దిష్ట చరాస్తిని తిరిగి రాబట్టుకొనుట.

విశదీకరణము (1): ట్రస్టీ, తాను ఎవరికొరకు ట్రస్టీగా ఉన్నాడో అట్టి వ్యక్తికి ఏ చరాస్తిలో లాభదాయక హితమునకు హక్కుకలదో ఆ చరాస్తి యొక్క స్వాధీనము కొరకు ఈ పరిచ్ఛేదము క్రింద దావా వేయవచ్చును.

విశదీకరణము (2): ఈ పరిచ్ఛేదము క్రింద దావాను బలపరచుటకు చరాస్తియొక్క ప్రస్తుత స్వాధీనతకు విశిష్టమైన లేక తాత్కాలికమైన హక్కు ఉండిన చాలును.

8. ఒకానొక చరాస్తియైన వస్తువు యొక్క స్వాధీనమును లేక నియంత్రణమును కలిగియున్న సొంతదారుగానట్టి ఏ వ్యక్తిచేనైనను, దాని తక్షణ స్వాధీనమునకు హక్కు కలిగి యున్న వ్యక్తికి నిర్దిష్టముగా దానిని అప్పగించునట్లు, ఈ క్రింది సందర్భములలో దేనియందైనను, బలవంతముగా చేయించవచ్చును :— స్వంతదారుగా కాక : స్వాధీనముగల వ్యక్తి తక్షణ స్వాధీనమునకు హక్కుగల వ్యక్తులకు స్వాధీనమును అప్పగించ వలసిన బాధ్యత.

(ఎ) క్లెయిము చేయబడిన వస్తువును వారియొక్క ఏజంటుగా లేక ట్రస్టీగా ప్రతివాది కలిగియున్నప్పుడు ;

(బి) క్లెయిము చేయబడిన వస్తువును కోల్పోయినచో ధనరూప పరిహారము వాదికి చాలినంత పరిహారము కానప్పుడు ;

(సి) దానిని కోల్పోయినచో కలుగు వాస్తవమైన నష్టమును నిర్ధారణ చేయుట అతి కష్టమైనప్పుడు ;

(డి) క్లెయిము చేయబడిన వస్తువు యొక్క స్వాధీనము వాది నుండి అక్రమముగా అంతరణము చేయబడినప్పుడు.

విశదీకరణము:—ఈ పరిచ్ఛేదము యొక్క ఖండము (బి) లేక ఖండము (సి) క్రింద క్లెయిము చేయబడిన ఏదేని చరాస్తియైన వస్తువు విషయములో, తద్విరుద్ధముగ రుజువు చేయబడిననే తప్ప, మరియు అంతవరకు,—

(ఎ) క్లెయిము చేయబడిన వస్తువును కోల్పోయినచో దానికి ధనరూప పరిహారము, వాదికి చాలినంత పరిహారము కాదనియు, లేక, సందర్భానుసారముగ,

(బి) దానిని కోల్పోయినచో కలుగు వాస్తవమైన నష్టమును నిర్ధారణ చేయుట అతి కష్టమనియు,

న్యాయస్థానము పురోభావన చేయవలెను.

### అధ్యాయము—2.

## కాంట్రాక్టుల నిర్దిష్ట నిర్వర్తనము

కాంట్రాక్టు పై ఆధార పడు పరిహారమునకైన దావాలలో ప్రతివాదములు.

9. ఇందలి నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, ఒక కంట్రాక్టు విషయమున ఈ అధ్యాయము క్రింద ఏదేని పరిహారము క్లెయిము చేయబడినచో, ఆ పరిహారము ఎవరిపై క్లెయిము చేయబడినదో ఆ వ్యక్తి, కాంట్రాక్టులకు సంబంధించిన ఏదేని శాసనము క్రింద తనకు లభ్యమగు ఆధారమును దేనినైనను ప్రతివాద రూపమున తన వాదనగా తెలుపుకొనవచ్చును.

## నిర్దిష్టముగ అమలు పరచబడదగిన కాంట్రాక్టులు

కాంట్రాక్టు యొక్క నిర్దిష్ట నిర్వర్తనము అమలు పరచదగు సందర్భములు.

10. ఈ అధ్యాయములోని నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప,

(ఎ) చేయుటకు ఒప్పుకొన్న కార్యమును నిర్వర్తించనందువలన కలుగు వాస్తవమైన నష్టమును నిర్ధారణ చేయుటకు ప్రమాణమేదియు లేనప్పుడుగాని,

(బి) చేయుటకు ఒప్పుకొన్న కార్యమును నిర్వర్తించనందుకు ధనరూప పరిహారము చాలినంత పరిహారము కానప్పుడుగాని,

న్యాయస్థానము యొక్క వివేచనానుసారము ఏదేని కాంట్రాక్టు యొక్క నిర్దిష్ట నిర్వర్తనమును అమలు పరచవచ్చును.

విశదీకరణము:—తద్విరుద్ధముగా రుజువు చేయబడిననే తప్ప, మరియు అంతవరకు,—

(i) స్థిరాస్తిని అంతరణము చేయుటకైన కాంట్రాక్టును భగ్నపరచినందుకు ధనరూప పరిహారము చాలినంత పరిహారము కాజాలదనియు;

(ii) చరాస్తిని అంతరణ చేయుటకైన కాంట్రాక్టును భగ్నపరచినందుకు,—

(ఎ) ఆస్తి మామూలు వాణిజ్య వస్తువు కానప్పుడు, లేక వారికి ప్రత్యేకమైన విలువగాని, ఆసక్తిగాని ఉన్నట్టిదైనప్పుడు, లేక మార్కెటులో సులభముగా పొందజాలని సరుకు అయినప్పుడు;

(బి) ప్రతివాది, వాదియొక్క ఏజంటుగా, లేక ట్రస్టీగా ఆ ఆస్తిని కలిగియున్నప్పుడు—

ఈ సందర్భములలో తప్ప, ధనరూప పరిహారము చాలినంత పరిహారము అగుననియు;

న్యాయసానము పురోభావన చేయవలెను.

ట్రస్టులకు సంబంధించిన కాంట్రాక్టుల నిర్దిష్ట నిర్వర్తనము అమలు పరచదగు సందర్భములు.

11. (1) ఈ చట్టములోని నిబంధనలు వేరు విధముగా ఉన్న నే తప్ప, చేయుటకు ఒప్పుకొన్న కార్యము ఒక ట్రస్టును పూర్ణతః లేక భాగతః నిర్వర్తించుటలోనిదైనపుడు, న్యాయస్థానము యొక్క వివేచనానుసారము కాంట్రాక్టుయొక్క నిర్దిష్ట నిర్వర్తనమును అమలు పరచచ్చును.

(2) ఒక ట్రస్టీ తన అధికారములను మించిగాని ట్రస్టును భగ్నపరచిగాని చేసిన కాంట్రాక్టును నిర్దిష్టముగ అమలు జరపరాదు.

కాంట్రాక్టులోని ఒక భాగము యొక్క నిర్దిష్టనిర్వర్తన.

12. (1) ఈ పరిచ్ఛేదములో ఇటుపిమ్మటి నిబంధనలలో వేరువిధముగా ఉన్న నే తప్ప, న్యాయస్థానము, కాంట్రాక్టులోని ఒక భాగమును నిర్దిష్టముగా నిర్వర్తించవలెనని ఆదేశించరాదు;

(2) కాంట్రాక్టు యొక్క పక్షకారొకరు కాంట్రాక్టులో తన భాగమును పూర్తిగా నిర్వర్తించలేనప్పుడు, నిర్వర్తించక వదలవలసియుండు భాగపు విలువ, పూర్తి విలువకు స్వల్ప నిష్పత్తిలో ఉండి, అది ధనరూప పరిహారముతో సరిపెట్టదగినదైన యెడల, న్యాయస్థానము ఉభయపక్షకారులలో ఎవరి దావాపైనైనను, ఆకాంట్రాక్టులో ఎంతవరకు నిర్వర్తింపబడుటకు వీలగునో అంతవరకు నిర్దిష్ట నిర్వర్తనమునకై ఆదేశించి, మిగిలిన లోటుకై ధనరూప పరిహారమును ఇప్పించవచ్చును.

(3) కాంటాక్టు యొక్క పక్షకారొకరు దానిలో తన భాగమును పూర్తిగా నిర్వర్తించలేనప్పుడు, నిర్వర్తించక వదలవలసియుండు భాగము—

(ఎ) ధనరూప పరిహారముతో సరిపెట్టదగినదైనను, మొత్తములో ఎక్కువ భాగముగా ఉండునెడల; లేక

(బి) ధనరూప పరిహారముతో సరిపెట్టదగనిదైనయెడల :

అతడు నిర్దిష్ట నిర్వర్తనమునకై డిక్రీని పొందుటకు హక్కు కలిగియుండడు, కాని అన్యపక్షకారు—

(i) ఖండము (ఎ) క్రిందకు వచ్చు సందర్భములో, నిర్వర్తించక వదలబడవలసిన భాగమునకైన ప్రతిఫలమును తగ్గించి, పూర్తి కాంట్రాక్టు కొరకు కరారు చేసికొన్న ప్రతిఫలమును చెల్లించుచో, లేక చెల్లించియుండినచో, మరియు ఖండము (బి) క్రిందకు వచ్చు సందర్భములో, ఎట్టి తగ్గింపు లేకుండ పూర్తి కాంటాక్టు యొక్క ప్రతిఫలమును [చెల్లించుచో, లేక చెల్లించియుంచినచో][1]; మరియు

(ii) రెండు సందర్భములలో దేనియందైనను, కాంట్రాక్టులో శేషించిన భాగము యొక్క నిర్వర్తనమునకైతనకుగల అన్ని క్లెయిములను, మరియు, లోటు కొరకుగాని, ప్రతివాది యొక్క వ్యతిక్రమణమువలన తనకు కలిగిన నష్టమునకుగాని,దండుగ కొరకుగాని పరిహారమునకై తనకుగల అన్ని హక్కులను వదలుకొనినచో;

అతని దావాపై న్యాయస్థానము, కాంటాక్టులో నిర్వర్తించగలిగినంత భాగమును నిర్దిష్టముగా నిర్వర్తించవలసినదిగా వ్యతిక్రమించిన పక్షకారును ఆదేశించవచ్చును.

(4) ఒక కాంట్రాక్టులో, విడిగా తీసికొనబడిన, నిర్దిష్టముగా నిర్వర్తింపబడుటకు వీలుగలదిగాను, అట్లు నిర్వర్తింపబడవలసినదిగాను ఉన్నట్టి ఒక భాగము, అదేకాంట్రాక్టులోని, నిర్దిష్టముగా నిర్వర్తింపబడుటకు వీలులేనిదిగాను, లేక నిర్దిష్టముగా నిర్వర్తింపబడరానిదిగాను ఉన్నట్టి మరొక భాగమునుండి వేరుగాను, దానితో పరిమేయము లేనిదిగాను ఉన్నప్పుడు, మొదట చెప్పిన భాగము యొక్క నిర్దిష్ట నిర్వర్తనమునకై న్యాయస్థానము ఆదేశించవచ్చును.

విశదీకరణము:—కాంట్రాక్టుయొక్క విషయ వస్తువులో కాంట్రాక్టు తేదీన ఉన్నట్టి ఒక భాగము ఆ కాంటాక్టు నిర్వర్తన సమయమున లేనిచో, కాంటాక్టు పక్షకారొకరు ఆ కాంటాక్టులో తాను నిర్వర్తించవలసిన భాగమును పూర్తిగా నిర్వర్తించలేదని ఈ పరిచ్ఛేదము నిమిత్తము భావించవలెను.

---

[1] 1964 లోని 52వ చట్టము, పరిచ్ఛేదము 3, అనుసూచి-II చే చొప్పించబడినది.

హక్కు మూలము కలిగియుండని, లేక అసంపూర్ణ హక్కు మూలము కలిగి యున్న వ్యక్తిపై కొనుగోలు దారుకు లేక కౌలుదారుకు గలహక్కు

13. (1) హక్కు మూలము కలిగియుండని, లేక అసంపూర్ణమైన హక్కు మూలము మాత్రము కలిగియున్న ఒక వ్యక్తి ఒకానొక స్థిరాస్తిని విక్రయించుటకు, లేక కౌలుకిచ్చుటకు, కంట్రాక్టు చేసికొనినయెడల కొనుగోలుదారు, లేక కౌలుదారు, ఈ అధ్యాయములోని ఇతర నిబంధనలకు లోబడి; ఈ క్రింది హక్కులను కలిగియుండును, అవేవనగా:—

(ఎ) విక్రేత, లేక కౌలుదాత, ఆ ఆస్తియందు ఏదేని హితమును, ఆ కాంట్రాక్టు చేసికొనిన పిమ్మట ఆర్జించినచో, అట్టి హితము నుండి ఆ కాంట్రాక్టును పూర్తి చేయుమని అతనిని ఆ కొనుగోలుదారు, లేక కౌలుదారు బలవంత పెట్టవచ్చును.

(బి) ఆ హక్కుమూలమును శాసన మాన్యమొనర్చుటకు ఇతర వ్యక్తుల సహమతి ఆవశ్యకమైయుండి, విక్రేత, లేక కౌలుదారు యొక్క కోరిక పై అట్టి సహమతి నొసగుట ఆ వ్యక్తులకు తప్పనిసరియైనదైనయెడల, అట్టి సహమతిని పొందుటకు అతనిని ఆ కొనుగోలుదారు లేక కౌలుదారు బలవంతపెట్టవచ్చును, మరియు హక్కుమూలమును శాసనమాన్య మొనర్చుటకు ఇతర వ్యక్తులనుండి హస్తాంతరణము పొందుట ఆవశ్యకమైయుండి విక్రేత లేక కౌలుదాత యొక్క కోరిక పై అట్టి హస్తాంతరణచేయుట ఆ వ్యక్తులకు తప్పనిసరియైన దైనయెడల, అట్టి హస్తాంతరణ సేకరణకై అతనిని కొనుగోలుదారు, లేక కౌలుదారు బలవంత పెట్టవచ్చును.

(సి) ఋణాదిభార రహితమైన ఆస్తిని విక్రయించుచున్నట్లు విక్రేత చెప్పియుండియు, క్రయధనమును మించని మొత్తముకు ఆ ఆస్తి తనఖాలో ఉండి, విక్రేత వాస్తవముగా దానిని విమోచనము చేయు హక్కును మాత్రమే కలిగియున్నయెడల, తనఖాదారునుండి ఆ తనఖాను విమోచనము చేయుటకును, శాసనమాన్యమైన ఉన్మోచనను పొందుటకును, మరియు, ఆవశ్యకమైనయెడల, హస్తాంతరణ సేకరణకు కూడ అతనిని కొనుగోలువారు బలవంత పెట్టవచ్చును.

(డి) కాంట్రాక్టుయొక్క నిర్దిష్ట నిర్వర్తనముకొరకు విక్రేత లేక కౌలుదాత దావా వేయుచో, ఆ దావా అతనికి హక్కుమూలము లేదను, లేక అసంపూర్ణమగు హక్కు మూలము కలదను ఆధారముపై కొట్టివేయబడినయెడల, ప్రతివాది, తన డిపాజిటు ఏదైన ఉన్నచో దానిపై వడ్డీతో సహా ఆ డిపాజిటును, దావాకైన తన ఖర్చులను, వాపసు పొందు హక్కును, మరియు అట్టి డిపాజిటు, వడ్డీ ఖర్చులకొరకు, ఆ కాంట్రాక్టుయొక్క విషయవస్తువైన ఆస్తియందు విక్రేతకు లేక కౌలుదాతకు ఏదేని హితము ఉన్నయెడల, ఆ హితముపై ధారణాధికారమును, కలిగియుండును.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలు, చరాస్తిని విక్రయించుటకైన లేక కిరాయికిచ్చుటకైన, కాంట్రాక్టులకు కూడ వీలైనంతవరకు వర్తించవలెను.

## నిర్దిష్టముగా అమలుపరచబడజాలని కాంట్రాక్టులు

నిర్దిష్టముగా అమలు పరచబడజాలని కాంట్రాక్టులు.

14. (1) ఈ క్రింది కాంట్రాక్టులు నిర్దిష్టముగా అమలుపరచబడజాలనివి; అవేవనగా :—

(ఎ) ఏ కాంట్రాక్టును నిర్వర్తించనందుకు ధనరూప పరిహారము చాలినంత పరిహారమగునో అట్టి కాంట్రాక్టు;

(బి) ఏ కాంట్రాక్టు సూక్ష్మమగు, లేక అనేకములగు వివరములను కలిగియుండునో లేక ఏది పక్షకారులవైయక్తిక అర్హతలమీదను ఇచ్ఛమీదను ఆధారపడి యుండునో, లేక అన్యథా దేని స్వభావమునుబట్టి న్యాయస్థానము దాని ముఖ్యమైన నిబంధనల నిర్దిష్ట నిర్వర్తనము చేయింపజాలదో అట్టి కాంట్రాక్టు;

(సి) స్వభావతః పరిసమాప్తమొనర్చదగిన కాంట్రాక్టు;

(డి) ఏ కాంట్రాక్టును నిర్వర్తించుటలో న్యాయస్థాన పర్యవేక్షణకు వీలు లేనట్టి ఒక నిరంతర కర్తవ్య నిర్వర్తనము ఉండునో అట్టి కాంట్రాక్టు.

(2) మధ్యవర్తిత్వ చట్టము, 1940 (1940లోని 10వ చట్టము) యొక్క నిబంధనలననుసరించి తప్ప, ఇప్పుడు ఏర్పడియున్న, లేక ముమ్ముందు ఏర్పడగల వివాదములను మధ్యవర్తిత్వమునకు నిర్దేశించుటకైనట్టి కాంట్రాక్టును దేనినైనను నిర్దిష్టముగా అమలు పరచ రాదు; అయితే (సదరుచట్టము యొక్క నిబంధనలు వర్తించు మధ్యవర్తిత్వపుకరారు కానట్టి)

కాంట్రాక్టుకు దేనినైనను చేసి దానిని నిర్వర్తించుటకు నిరాకరించిన ఏ వ్యక్తియైనను, మధ్యవర్తిత్వమునకు నిర్దేశించుటకు తాను కాంట్రాక్టు చేసినట్టి ఏదేని విషయమును గురించి దావా వేసినచో, ఆ దావాకు అట్టి కాంట్రాక్టు అడ్డంకి యగును.

(8) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ) లేక ఖండము (సి) లేక ఖండము (డి) లో ఏమియున్నప్పటికిని, న్యాయస్థానము ఈ క్రింది సందర్భములలో నిర్దిష్ట నిర్వర్తనమును అమలు చేయవచ్చును:-

(ఎ) ఆ దావా,—

(i) ఋణగ్రహీత తక్షణము తీర్చుటకు ఇష్టపడనట్టి ఏదైన అప్పు యొక్క తీరుదలకై తనఖా వ్రాసి యిచ్చుటకు, లేక ఏదేని ఇతర ప్రతిభూతిని సమకూర్చుటకు, చేయబడిన కాంట్రాక్టును అమలుపరచుట కైనదైన యెడల:

అయితే, అప్పులో ఒక భాగము మాత్రమే ఈయబడియుండినయెడల కాంట్రాక్టు నిబంధనానుసారముగ మిగతా భాగమును ఇచ్చుటకు ఋణదాత ఇష్టపడుచున్ననే అట్టి నిర్దిష్టనిర్వర్తనమునుఅమలుచేయవచ్చును; లేక

(ii) ఒక కంపెనీయొక్క డిబెంచర్లను తీసికొని, వానికై డబ్బు చెల్లించుటకు చేయబడిన కాంట్రాక్టును అమలుపరచుట కైనదైన యెడల:

(బి) ఆ దావా,—

(i) పక్షకారులు తమ భాగస్వామ్యపు వర్తకమును చేయ ప్రారంభించియుండిన సందర్భమున, అట్టి భాగస్వామ్యమునకు శాసన విహిత పత్రమును వ్రాసి యిచ్చుటకై నదైన యెడల; లేక

(ii) ఫర్మ్‌లోని ఒక భాగస్వామి యొక్క వాటాను కొనుటకైనదైన యెడల:

(సి) ఆ దావా ఏదేని భవనమును నిర్మించుటకు, లేక భూమిపై ఏదేని ఇతర నిర్మాణమును ఏర్పరుచుటకు చేయబడిన కాంట్రాక్టును అమలు పరచుటకై నదైన యెడల:

అయితే, ఈ క్రింది షరతులు నెరవేరిననే అట్టి నిర్దిష్ట నిర్వర్తనమును అమలుచేయవచ్చును; అవేవనగా—

(i) సరిగా ఎటువంటి భవనము నిర్మించబడవలెనో, లేక ఎటువంటి ఇతర నిర్మాణము ఏర్పరచబడవలెనో నిర్ధారణచేయుటకై న్యాయస్థానమునకు వీలు కలిగించుటకు సరిపోవునట్టి అసందిగ్ధమైన నిబంధనల మూలమున ఆ కాంట్రాక్టులో ఆ భవనము లేక ఇతర నిర్మాణము వర్ణింపబడియుండవలెను.

(ii) కాంట్రాక్టు నిర్వర్తనమునందు వాది గణనీయమైన హితము కలిగియుండి, ఆ హితముయొక్క స్వభావము దృష్ట్యా అట్టి కాంట్రాక్టును నిర్వర్తించనందులకు ధనరూప పరిహారము చాలినంత పరిహారము కానిదై యుండవలెను; మరియు

(iii) ఏ భూమిపై ఆ భవనము నిర్మించవలసియుండునో, లేక ఇతర నిర్మాణము ఏర్పరచవలసియుండునో, ఆ భూమి నంతయునుగాని, అందేదేని భాగమునుగాని, ప్రతివాది, కాంట్రాక్టుననుసరించి స్వాధీన పరచుకొని యుండవలెను.

## కాంట్రాక్టులు ఎవరికై లేక ఎవరిపై నిర్దిష్టముగా అమలుపరచబడవచ్చునో ఆ వ్యక్తులు

15. ఈ అధ్యాయములోని నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, ఈ క్రింద తెలిపిన వ్యక్తులు కాంట్రాక్టు యొక్క నిర్దిష్ట నిర్వర్తనమును పొందవచ్చును:— ఎవరు నిర్దిష్ట నిర్వర్తనమును పొందవచ్చును.

(ఎ) దానికి చెందిన ఎవరేని పక్షకారు;

(బి) దానికి చెందిన ఎవరేని పక్షకారుని హితప్రతినిధి, లేక యజమాని:

అయితే, కాంట్రాక్టులో అట్టి పక్షకారుని పాండిత్యము, కౌశలము ఆర్థికస్తోమత, లేక ఏదేని వైయక్తిక గుణము ముఖ్యాంశమైన యెడల, లేక అతని హితమును అన్యాక్రాంతము చేయరాదని కాంట్రాక్టు నిబంధనలలో ఉన్నయెడల, అట్టి పక్షకారుడు కాంట్రాక్టులో తాను నిర్వర్తించవలసిన భాగమును అదివరకే నిర్వర్తించియుండిననే తప్ప, లేక అతని హితప్రతినిధిచే గాని, యజమానిచేగాని, అట్లు నిర్వర్తింపబడుటను అన్యపక్షకారు అంగీకరించిననే తప్ప, అతని హిత ప్రతినిధియైనను, యజమానియైనను ఆ కాంట్రాక్టుయొక్క నిర్దిష్ట నిర్వర్తనమునకు హక్కు కలిగియుండడు ;

(సి) కాంట్రాక్టు, వివాహ సందర్భమున చేయబడిన సెటిల్‌మెంట్ అయిన యెడల, లేక ఒకే కుటుంబసభ్యుల మధ్య సందేహాస్పదమగు హక్కులను గూర్చిన రాజీ అయిన యెడల, దాని క్రింద లాభమునుపొందు హక్కుగల ఎవరేని వ్యక్తి;

(డి) యావజ్జీవ కౌలుదారు అధికారమును సక్రమముగ వినియోగించుచు కాంట్రాక్టు చేసియున్న యెడల, శేషహక్కుదారు;

(ఇ) కరారు, స్వాధీనముగల ఎవరేని ఉత్తరహక్కుదారు యొక్క పూర్వ హక్కుదారుతో చేసుకొనబడిన ప్రసంవిదయైయుండి ఆ ఉత్తరహక్కుదారు అట్టి ప్రసంవిద యొక్క లాభమును పొందు హక్కును కలిగియుండిన యెడల, స్వాధీనముగల ఆ ఉత్తర హక్కుదారు ;

(ఎఫ్) కరారు అట్టి ప్రసంవిదయైయుండి, దాని లాభము పొందునతడు శేషోత్తరహక్కుదారై యుండి, మరియు ఆ ప్రసంవిదాభంగము వలన అతనికి అమితమైనహాని కలుగనున్నచో, అట్టి శేషోత్తరహక్కుదారు;

(జి) ఒక కంపెనీ కాంట్రాక్టు చేసికొన్న తరువాత మరియొక కంపెనీలో విలీనమైనప్పుడు, అట్టి విలీనము వలన ఏర్పడిన క్రొత్త కంపెనీ;

(హెచ్) ఒక కంపెనీయొక్క సంప్రవర్తకులు దాని నిగమనమునకు పూర్వము ఆ కంపెనీ నిమిత్తము కాంట్రాక్టు చేసికొనియుండి అట్టి కాంట్రాక్టు ఆ కంపెనీ నిగమనము చేయుటకైన నిబంధనల ప్రకారము సమర్థనీయమైనదైనప్పుడు, ఆ కంపెనీ;

అయితే, ఆ కంపెనీ ఆ కాంట్రాక్టును అంగీకరించి, అట్టి అంగీకారమును కాంట్రాక్టు యొక్క ఇతర పక్షకారునికి తెలియజేసియుండవలెను.

పరిహారమునకు వైయుక్తికమైన అడ్డంకులు

16. ఈ క్రింద తెలిపిన వ్యక్తికి అనుకూలముగ, ఏదేని కాంట్రాక్టు యొక్క నిర్దిష్ట నిర్వర్తనము అమలుచేయబడజాలదు—

(ఎ) ఆ కాంట్రాక్టు యొక్క భంగమునకు నష్టపరిహారమును రాబట్టుకొనుటకు హక్కుదారు కానట్టి వ్యక్తి; లేక

(బి) తనచే నిర్వర్తింపబడవలసియున్న కాంట్రాక్టును నిర్వర్తించుటకు అశక్తుడైనట్టి, లేక దానియొక్క ప్రధానమైన ఏదేని నిబంధనను అతిక్రమించునట్టి, లేక కాంట్రాక్టు విషయమున కపటముతో వ్యవహరించునట్టి, లేక కాంట్రాక్టుద్వారా ఏర్పరచుటకు ఉద్దేశింపబడిన సంబంధమునకు భిన్నముగా గాని, చెలుపు వాటిల్లునట్లుగా గాని, బుద్ధిపూర్వకముగ వ్యవహరించునట్టి వ్యక్తి; లేక

(సి) ప్రతివాదిచే ఏ నిబంధనల నిర్వర్తనము నివారింపబడినదో, లేక వదులుకొనబడినదో ఆ నిబంధనలు మినహా, తనచే నిర్వర్తింపబడవలసియున్నట్టి ప్రధానమైన నిబంధనలను తాను నిర్వర్తించినట్లుగాని నిర్వర్తించుటకు సర్వదా సంసిద్ధుడై ఇష్టపడుచున్నట్లు గాని, ఉద్ఘాటించనట్టియు, రుజువు పరచనట్టియు వ్యక్తి.

విశదీకరణము :—ఖండము (సి) నిమిత్తము—

(i) ధనమును చెల్లించుట కాంట్రాక్టులో ఒక అంశమైయున్న యెడల, వాది ప్రతివాదికి ధనమును వాస్తముగా చెల్లింపజూపుట, లేక న్యాయస్థానములో డిపాజిట్ చేయుట, న్యాయస్థానము అట్లు ఆదేశించిననే తప్ప, అవశ్యకము కాదు.

(ii) కాంట్రాక్టును దానియొక్క యథార్థ అన్వయానుసారముగ, నిర్వర్తించినట్లు గాని, నిర్వర్తించుటకు సంసిద్ధుడై ఇష్టపడుచున్నట్లుగాని వాది ఉద్ఘాటించవలెను.

17. (1) ఏదైన స్థిరాస్తిని విక్రయించుటకు, లేక కౌలుకిచ్చుటకైన కాంట్రాక్టు— హక్కు మూలములేనట్టి వ్యక్తి అస్తిని విక్రయించుటకు లేక కౌలుకిచ్చుటకైన కాంట్రాక్టు నిర్దిష్టముగా అమలు పరచబడజాలకుండుట.

(ఎ) తనకు ఆస్తిలో ఎట్టి హక్కుమూలము లేదని తెలిసియుండియు, ఆ ఆస్తిని విక్రయించుటకు, లేక కౌలుకిచ్చుటకు కాంట్రాక్టు చేసికొనినట్టి ;

(బి) తనకు ఆస్తిలో చెల్లెడు హక్కుమూలము కలదను విశ్వాసముతో కాంట్రాక్టు చేసికొనినప్పటికి, విక్రయమును, లేక కౌలును పూర్తిచేయుటకు పక్షకారులచే గాని, న్యాయస్థానముచే గాని, నియతము చేయబడిన సమయమున అట్టి కొనుగోలుదారుకు, లేక కౌలుదారుకు సహేతుకమైన సందేహమునకు తావులేని హక్కుమూలమును ఈయజాలనట్టి;

విక్రేతకు లేక కౌలుదాతకు అనుకూలముగా నిర్దిష్టముగా అమలు పరచబడజాలదు.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలు చరాస్తిని విక్రయించుటకైన, లేక కిరాయికిచ్చుటకైన కాంట్రాక్టులకు కూడ వీలైనంతవరకు వర్తించవలెను.

18. వాది ఒక లిఖిత పూర్వకమైన కాంట్రాక్టు యొక్క నిర్దిష్ట నిర్వర్తనమును కోరినపుడు ఆ కాంట్రాక్టు మార్పు చేయబడెనని ప్రతివాది తన వాదములో తెల్పిన యెడల, అట్టి వాదములో తెల్పబడిన మార్పుతో తప్ప వాది తాను కోరిన నిర్వర్తనమును ఈ క్రింది సందర్భములలో పొందజాలడు; అవి యేవనగా:— మార్పుతో తప్ప అమలు పరచకుండుట.

(ఎ) నిర్వర్తనము కోరబడిన లిఖితపూర్వకమైన కాంట్రాక్టు, దాని నిబంధనలలో గాని, ప్రభావములోగాని కపటము, సంగతినిగూర్చిన పొరపాటు, లేక అసత్యకథనమువలన, పక్షకారులు కరారుచేసికొనిన దానికి భిన్నమైనదైనయెడల, లేక పక్షకారుల మధ్య కరారు చేసికొనబడినట్టియు, ప్రతివాది కాంట్రాక్టుచేసికొనుటలో ఆధారపడినట్టియు నిబంధనలు ఆ లిఖిత పూర్వకమైన కాంట్రాక్టు నందు లేనియెడల ;

(బి) ఒకానొక శాసనిక ఫలితమును కలుగజేయుట పక్షకారుల లక్ష్యమై యుండగా, రూపొందింపబడిన కాంట్రాక్టు అట్టి ఫలితమును కలిగించుటకు తోడ్పడునదిగా లేని యెడల ;

(సి) కాంట్రాక్టు చేసికొన్న తరువాత పక్షకారులు దాని నిబంధనలను మార్చు కొన్నయెడల.

19. ఈ అధ్యాయములోని నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, ఈ క్రింద తెలిపిన వ్యక్తులపై కాంట్రాక్టు యొక్క నిర్దిష్ట నిర్వర్తనమును అమలు పరచవచ్చును— పక్షకారులపై మరియు వారిద్వారా పొందిన అనంతర హక్కుమూలమునననుసరించి క్లెయిము చేయు వ్యక్తులపై పరిహారము.

(ఎ) దానికి చెందిన ఉభయపక్షకారులలో ఎవరైనను;

(బి) మొదటి కాంట్రాక్టును గూర్చి నోటీసులేకుండగను సద్భావపూర్వకముగను తన ధనము చెల్లించినట్టి మూల్యమొసగిన అంతరణస్వీకర్త మినహా, కాంట్రాక్టుకు అనంతరము ఏర్పడిన ఏదేని హక్కుమూలమునననుసరించి ఆ పక్షకారుని ద్వారా క్లెయిము చేయు ఎవరేని ఇతరవ్యక్తి;

(సి) కాంట్రాక్టుకు ముందుదై వాదికి తెలిసినదైనను ప్రతివాదిచే త్రోసి వేయబడగల హక్కుమూలము ద్వారా క్లెయిము చేయు ఎవరేని వ్యక్తి;

(డి) ఒక కంపెనీ కాంట్రాక్టు చేసికొన్న తరువాత మరొక కంపెనీలో విలీన మైనపుడు, అట్టి విలీనమువలన ఏర్పడిన క్రొత్త కంపెనీ;

(ఇ) ఒక కంపెనీయొక్క సంప్రవర్తకులు, దాని నిగమనమునకు పూర్వము, ఆ కంపెనీ నిమిత్తము కాంట్రాక్టు చేసికొనియుండి అట్టి కాంట్రాక్టు ఆ కంపెనీని నిగమనము చేయు నిబంధనల ప్రకారము సమర్థనియమైనదైనప్పుడు, ఆ కంపెనీ;

అయితే, ఆ కంపెనీ ఆ కాంట్రాక్టును అంగీకరించి అట్టి అంగీకారమును కాంట్రాక్టు యొక్క ఇతర పక్షకారునకు తెలియజేసియుండవలెను.

## న్యాయస్థానపు వివేచనము మరియు అధికారములు

నిర్దిష్ట నిర్వర్తనమునకై డిక్రీ నిచ్చుటనుగూర్చి వివేచన.

**20.** (1) నిర్దిష్ట నిర్వర్తనమునకై డిక్రీనిచ్చు అధికారిత వివేచనాత్మకమైనది; అట్టి పరిహారమును మంజూరు చేయుట శాసన సమ్మతమైనంత మాత్రమున నే దానిని న్యాయస్థానము ఈయనక్కరలేదు, కాని, న్యాయస్థానము యొక్క వివేచన విశృంఖలమైనదిగాక సవ్యమైనదియు, సహేతుకమైనదియు, న్యాయిక సూత్రములను పాటించునదియు, మరియు అపీలు న్యాయస్థానముచే సరిదిద్దబడగలిగినదియునై యుండును.

(2) న్యాయస్థానము నిర్దిష్ట నిర్వర్తనమునకై డిక్రీని ఈయకుండుటకు తన వివేచనాధికారమును సముచితముగ ఈ క్రింది సందర్భములలో వినియోగించవచ్చును:

(ఎ) ఆ కాంట్రాక్టు యొక్క నిబంధనలవలన, లేక కాంట్రాక్టు చేసికొన్న సమయమున పక్షకారుల యొక్క నడవడి వలన, లేక కాంట్రాక్టు చేసికొన్నప్పటి ఇతర పరిస్థితులవలన, ఆ కాంట్రాక్టు చెల్లనిదిగా చేయబడదగినదిగాకున్నను, ప్రతివాదిపై వాదికి అనుచిత ఆనుకూల్యమును కలిగించునదైనయెడల ; లేక

(బి) కాంట్రాక్టును నిర్వర్తించుట ప్రతివాదికి తాను ముందుగ ఊహించలేని ఏదేని కష్టమును కలిగించునదై దానిని నిర్వర్తించకుండుట వాదికి అట్టి కష్టమును దేనినీ కలిగించనిదైన యెడల ;

(సి) ప్రతివాది కాంట్రాక్టును చేసికొన్నప్పటి పరిస్థితులను బట్టి అది చెల్లకుండ చేయబడదగినది కాకున్నను, దాని నిర్దిష్ట నిర్వర్తనమును అమలుపరచుట అన్యాయమైనదిగా ఉన్నయెడల ;

విశదీకరణము (1) ప్రతిఫలము చాలినంతగాలేని మాత్రమున నైనను, కాంట్రాక్టు ప్రతివాదికి దుర్భరమైనదగుట లేక స్వభావరీత్యా దూరదృష్టి లేకుండ చేసికొనినదగుటవల్లనైనను, ఖండము (ఎ) యొక్క అర్థమునందు అనుచిత ఆనుకూల్యము కలిగించునదిగాగాని, ఖండము (బి) యొక్క అర్థమునందు కష్టము కలిగించునదిగా గాని, భావించరాదు.

విశదీకరణము (2) కాంట్రాక్టు యొక్క నిర్వర్తనము ప్రతివాదికి ఖండము (బి) అర్థమునందు కష్టము కలిగించునా అనుదానిని, కాంట్రాక్టు తరువాత వాదిచేసిన ఏదేని కార్యము ఫలితముగా ఆ కష్టము కలిగిన సందర్భములలో తప్ప, కాంట్రాక్టు చేసికొన్నప్పుడు ఉండిన పరిస్థితులనుబట్టి నిర్ధారణ చేయవలెను.

(3) నిర్దిష్ట నిర్వర్తనము చేయించదగు కాంట్రాక్టు చేసికొన్న ఫలితముగ వాది ప్రధానములైన కార్యములను చేసిన యెడల లేక నష్టములను పొందినయెడల న్యాయస్థానము నిర్దిష్ట నిర్వర్తనమునకై డిక్రీని ఇచ్చుటకు తన వివేచనను సముచితముగా వినియోగించవచ్చును.

(4) న్యాయస్థానము, ఏపక్షకారుకైనను కాంట్రాక్టుయొక్క నిర్దిష్ట నిర్వర్తనమును, కేవలము అన్యపక్షకారుని కోరికపై ఆ కాంట్రాక్టు అమలు పరచరాదను ఆధారముపై, నిరాకరించరాదు.

కొన్ని సందర్భములలో నష్ట పరిహారమును ఇప్పించు అధికారము.

**21.** (1) కాంట్రాక్టు యొక్క నిర్దిష్ట నిర్వర్తనము కొరకైన దావాలో, వాది, అట్టి నిర్వర్తనమునకు అదనముగా లేక దానికి బదులుగా, ఆ కాంట్రాక్టు భంగమునకు నష్టపరిహారమును కూడ క్లెయిము చేయవచ్చును.

(2) అట్టి ఏదేని దావాలో, నిర్దిష్ట నిర్వర్తనము మంజూరుచేయుట తగదనియు, కాని పక్షకారుల మధ్య ప్రతివాది భగ్నమొనర్చిన కాంట్రాక్టు కలదనియు అట్టి భంగమునకు నష్టపరిహారమును పొందు హక్కు వాదికి కలదనియు న్యాయస్థానము నిర్ణయించినచో, అది అతనికి ఆ ప్రకారము అట్టి నష్టపరిహారమును ఇప్పించవలెను.

(3) అట్టి ఏదేని దావాలో నిర్దిష్ట నిర్వర్తనమును మంజూరు చేయుటతగుననియు, కాని అది ఆ దావాలో న్యాయము చేకూర్చజాలదనియు, కాంట్రాక్టును భంగపరిచినందుకు కొంత నష్టపరిహారమును కూడ వాదికి యిప్పించవలెననియు, న్యాయస్థానము నిర్ణయించినచో, అది అతనికి ఆ ప్రకారము అట్టి నష్టపరిహారమును యిప్పించవలెను.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద ఇప్పించబడు ఏదేని నష్టపరిహారపు మొత్తమును నిర్ధారణ చేయుటలో, న్యాయస్థానము, భారత కాంట్రాక్టు చట్టము, 1872 (1872లోని 9వ చట్టము) యొక్క 73వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడిన సూత్రములను పాటించవలెను.

(5) వాది తన దావా పత్రములో నష్టపరిహారమును క్లెయిము చేసిననే తప్ప, ఈ పరిచ్ఛేదము క్రింద ఎట్టి నష్టపరిహారమునైనను అతనికి ఇప్పించరాదు :

అయితే, దావా పత్రములో అట్టి నష్టపరిహారమును దేనినైనను వాది క్లెయిము చేయని యెడల, అట్టినష్టపరిహారము కొరకు క్లెయిమును అందు చేర్చుటకై దావా పత్రమును సవరించుటకు ఆ చర్య యొక్క ఏ దశలోనైనను న్యాయస్థానము, న్యాయ సంగతమైన షరతులపై, అతనికి అనుమతినీయవలెను.

విశదీకరణము :—కాంట్రాక్టు నిర్దిష్ట నిర్వర్తనమునకు అనువుగానిదిగా అయినపరిస్థితి ఈ పరిచ్ఛేదము ద్వారా ప్రదత్తమైన అధికారితను వినియోగించుటయందు న్యాయస్థానమునకు అడ్డురారాదు.

స్వాధీనము, విభాజనము బయానాధనము యొక్క వాపసు మున్నగువాటికి పరిహారమును మంజూరు చేయు అధికారము

22. (1) సివిలు ప్రక్రియా స్మృతి, 1908 (1908లోని 5వ చట్టము)లో తద్విరుద్ధముగా ఏమియున్నప్పటికిని, స్థిరాస్తి అంతరణమునకేర్పడిన కాంట్రాక్టు యొక్క నిర్దిష్ట నిర్వర్తనమునకై దావా చేసిన ఏ వ్యక్తియైనను, సముచిత సందర్భములో,—

(ఎ) అట్టి నిర్వర్తనముతోపాటు, ఆస్తియొక్క స్వాధీనమునుగాని, విభాజనముతో విడిగా స్వాధీనమునుగాని, అడుగవచ్చును; లేక

(బి) నిర్దిష్ట నిర్వర్తనమునకై చేసిన అతని క్లెయిము నిరాకరింపబడిన యెడల, అతనిచే చెల్లింపబడిన ఏదేని బయానా ధనము, లేక [1][చేయబడిన] డిపాజిటు యొక్క వాపసుతోసహా అతనికి హక్కు గల ఏదైన ఇతర పరిహారమును అడుగవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ) లేక ఖండము (బి) క్రింద ఎట్టి పరిహారమునుగాని, అది నిర్దిష్టముగా క్లెయిము చేయబడిననేతప్ప, న్యాయస్థానము మంజూరు చేయరాదు:

అయితే, దావాపత్రములో అట్టి పరిహారమును దేనినైనను వాది క్లెయిము చేయని యెడల, అట్టి పరిహారముకొరకు క్లెయిమును అందు చేర్చుటకై దావాపత్రమును సవరించుటకు ఆ చర్యయొక్క ఏ దశలోనైనను న్యాయస్థానము, న్యాయసంగతమైన షరతులపై, అతనికి అనుమతినీయవలెను.

(3) న్యాయస్థానమునకు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి) క్రింద పరిహారమును మంజూరు చేయుటకు గల అధికారము, 21వ పరిచ్ఛేదము క్రింద నష్టపరిహారము నిప్పించుటకు దానికి గల అధికారములకు భంగకారిగాదు.

దండుగల యొక్క పరి నిర్ధారణ నిర్దిష్ట నిర్వర్తనకు అడ్డంకి కాదు

23. (1) నిర్దిష్టముగ అమలు జరుపుటకు అన్యథా ఉచితమైన కాంట్రాక్టునందు ఉదిభగ్నమైనసందర్భములో చెల్లించవలసినమొత్తము పేర్కొనబడి, భగ్నమొర్చిన పక్షకారుడు దానిని చెల్లించుటకు ఇష్టపడినను, ఆ కాంట్రాక్టుయొక్క నిబంధనల మరియు అప్పుడేర్పడిన ఇతర పరిస్థితులదృష్ట్యా ఆ మొత్తమును పేర్కొనుట ఆ కాంట్రాక్టు నిర్వర్తనమును సాధించుటకేగాని భగ్నపరచిన పక్షకారునకు నిర్దిష్ట నిర్వర్తనమునకు బదులుగా ధనమును చెల్లించు స్వేచ్ఛ నిచ్చుటకు కాదని న్యాయస్థానము భావించినచో, నిర్దిష్టముగ దానిని అమలుపరచవచ్చును.

---

1 "అతనికి చేసిన"కు బదులుగా 1964లోని 52వ చట్టము పరిచ్ఛేదము 3, మరియు అనుసూచి—2చే ఉంచబడినది.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద నిర్దిష్ట నిర్వర్తనమును అమలు జరుపునప్పుడు, కాంట్రాక్టులో అట్లు పేర్కొనబడిన మొత్తమును కూడ చెల్లించవలెనని న్యాయస్థానము డిక్రీని ఈయరాదు.

*నిర్దిష్ట నిర్వర్తనమునకై దావా కొట్టివేయబడిన తరువాత, కాంట్రాక్టు భంగమునకు నష్టపరిహారము కొరకైన దావాకు అడ్డంకి.*

24. కాంట్రాక్టు యొక్క లేదా తద్భాగము యొక్క నిర్దిష్ట నిర్వర్తనమును కోరు దావాను కొట్టివేయుట, అట్టి కాంట్రాక్టుయొక్క, లేదా సందర్భానుసారముగా, తద్భాగముయొక్క భంగమునకు గాని నష్టపరిహారమునకై దావా వేయుటకు వాదికిగల హక్కును అడ్డగించును, కాని అట్టి భంగము కారణమున అతనికి హక్కు ఉండు ఏదేని ఇతర పరిహారము కొరకు దావా వేయు హక్కును అడ్డగించదు.

## మధ్యవర్తి తీర్పులను అమలుజరుపుట, మరియు సెటిల్ మెంటులను నిష్పాదించుటకైన ఆదేశములు

*కొన్ని మధ్యవర్తి తీర్పులకు మరియు సెటిల్ మెంట్లను నిష్పాదించుటను మరణశాసన సంబంధమైన ఆదేశములకు పూర్వవర్తి పరిచ్ఛేదముల వర్తింపు.*

25. కాంట్రాక్టులను గూర్చిన ఈ అధ్యాయములోని నిబంధనలు, మధ్యవర్తిత్వ చట్టము, 1940 (1940 లోని 10 వ చట్టము) వర్తించని మధ్యవర్తి తీర్పులకును ప్రత్యేకమైన సెటిల్ మెంటును నిష్పాదించవలసినదను వీలునామాయందలి లేక అనుబంధ వీలునామాయందలి ఆదేశములకును వర్తించును.

## అధ్యాయము — 3

## లిఖితపత్రములను సరిదిద్దుట

*లిఖితపత్రమును ఎప్పుడు సరిదిద్ద వచ్చును.*

26. (1) లిఖితపూర్వకమైన ఒక కాంట్రాక్టు, లేక ఇతర లిఖితపత్రము (కంపెనీల చట్టము, 1956 (1956 లోని 1 వ చట్టము) వర్తించు కంపెనీ యొక్క అసోసియేషను అనుచ్ఛేదములు కానట్టిది) పక్షకారుల కపటము, లేక పారస్పరికమైనపొరపాటు వలన వారి నిజమైన ఉద్దేశమును అభివ్యక్తపరచనప్పుడు,—

(ఏ) ఉభయ పక్షకారులలో ఏ పక్షకారైనను లేక అతని హితప్రతినిధి యైనను ఆ లిఖితపత్రమును సరిదిద్దించుకొనుటకు దావా వేయవచ్చును; లేక

(బి) ఆ లిఖితపత్రమునుండి ఉత్పన్నమగు ఏదేని హక్కు వివాదాంశముగా ఉన్న దావాయందు, ఆ లిఖితపత్రమును సరిదిద్దవలసినదని వాది తన వాదపత్రములో కోరవచ్చును; లేక

(సి) ఖండము (బి) లో నిర్దేశింపబడినట్టి ఏదేని దావాలో, ప్రతివాది తనకు లభ్యమగు ఏదేని ఇతర ప్రతివాదముతోపాటు ఆ లిఖితపత్రమును సరిదిద్దవలెనని కూడ అడుగవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఒక కాంట్రాక్టును గాని, ఇతర లిఖితపత్రమునుగాని సరిదిద్దవలసినదిగా కోరబడిన ఏదావాలోనైనను, కపటము లేక పొరపాటువలన పక్షకారుల నిజమైన ఉద్దేశమును ఆ లిఖితపత్రము అభివ్యక్తపరచదని న్యాయస్థానము నిశ్చయించినచో, అన్య వ్యక్తులచే సద్భావపూర్వకముగా మూల్యము ఇచ్చి ఆర్జింపబడిన హక్కులకు భంగము వాటిల్లనంతమేరకు, ఆ లిఖితపత్రమును అట్టి ఉద్దేశము అభివ్యక్తమగునట్లు సరిదిద్దవలెనని న్యాయస్థానము తన వివేచనానుసారముగా ఆదేశించవచ్చును.

(3) లిఖితపూర్వకమైన కాంట్రాక్టును మొదట సరిదిద్దవచ్చును మరియు ఆ తర్వాత, సరిదిద్దవలసినదని క్లెయిముచేసిన పక్షకారు తన వాదపత్రములో అట్లు ప్రార్థించగా, న్యాయస్థానము సబబని తలచినచో, నిర్దిష్టముగా అమలు పరచవచ్చును.

(4) నిర్దిష్టముగా క్లెయిము చేయబడినే తప్ప, లిఖితపత్రమును సరిదిద్దుటకై ఎట్టి పరిహారమును ఈ పరిచ్ఛేదము క్రింద ఏ పక్షకారునకైనను మంజూరు చేయరాదు:

అయితే, తన వాదపత్రములో అట్టి పరిహారమును దేనినైనను పక్షకారు క్లెయిముచేయని యెడల, ఆ చర్య యొక్క యే దశలోనైనను అట్టి క్లెయిమును చేర్చుటకై వాదపత్రమును సవరించుటకు, న్యాయసంగతమైన షరతులపై, న్యాయస్థానము అతనికి అనుమతి నియవలెను.

అధ్యాయము—4.

## కాంట్రాక్టుల త్రోసివేత

**27.** (1) కాంట్రాక్టులో హితము కలిగియున్న ఎవరేని వ్యక్తి దాని త్రోసివేతకు దావా వేయవచ్చును, మరియు అట్లు త్రోసివేయవలెనని న్యాయస్థానముచే ఈ క్రింది సందర్భములలో దేనియందైనను న్యాయ నిర్ణయము చేయబడవచ్చును; అవేవనగా—

న్యాయ నిర్ణయము ద్వారా త్రోసివేత ఎప్పుడు అంగీకరింపబడ వచ్చును లేక నిరాకరింపబడ వచ్చును.

(ఏ) వాదిచే కాంట్రాక్టు చెల్లకుండ చేయదగినదై లేక అంతమొందింప దగినదైన యెడల;

(బి) కాంట్రాక్టు, స్పష్టముగా పైకి కనపడని కారణములవల్ల, శాసన సమ్మతముకానిదై, అందుకు వాదికంటె ప్రతివాది ఎక్కువగ నిందకు పాత్రుడైయున్న యెడల,

(2) ఉపపరిచ్ఛేదము (1) లో ఏమియున్నప్పటికిని, న్యాయస్థానము ఈ క్రింది సందర్భములలో కాంట్రాక్టును త్రోసివేయుటకు నిరాకరించవచ్చును:

(ఏ) వాది, అభివ్యక్తముగాగాని, గర్భితముగాగాని, కాంట్రాక్టును తనదిగా స్వీకరించిన యెడల; లేక

(బి) కాంట్రాక్టును చేసికొనిన తరువాత (ప్రతివాది స్వీయ కార్యమువలన గాక) పరిస్థితులలో ఏర్పడిన మార్పువలన కాంట్రాక్టు చేసికొన్నప్పుడు పక్షకారులు ఏ స్థితిలో ఉండిరో ఆ స్థితిలోనే సారతః వారిని తిరిగి ఉంచుటకు వీలులేనియెడల, లేక

(సి) కాంట్రాక్టు చలామణిలో నుండగా అన్యవ్యక్తులు సద్భావపూర్వకముగను నోటీసు లేకుండగను, మూల్యమునిచ్చి హక్కులను ఆర్జించిన యెడల; లేక

(డి) కాంట్రాక్టునందొక భాగమును మాత్రమే త్రోసివేయవలెనని కోరబడి, మిగిలెడు కాంట్రాక్టునుండి అట్టి భాగము వేరు చేయలేనిదైనయెడల.

విశదీకరణము:—ఆస్తి అంతరణ చట్టము, 1882 (1882 లోని 4వ చట్టము) విస్తరించని రాజ్యక్షేత్రములకు సంబంధించి ఈ పరిచ్ఛేదములో "కాంట్రాక్టు" అనగా లిఖిత పూర్వకమైన కాంట్రాక్టు అని అర్థము.

**28.** (1) దావాలో దేనియందైనను స్థిరాస్తిని విక్రయించుటకు, లేక కౌలుకిచ్చుటకైన కాంట్రాక్టుయొక్క నిర్దిష్ట నిర్వర్తనమునకై డిక్రీ చేయబడి, కొనుగోలుదారు లేక కౌలుదారు, డిక్రీలో అనుమతియొసగబడిన కాలావధిలోగాని న్యాయస్థానము అనుమతియొసగు అదనపు కాలావధిలోగాని, క్రయధనమును లేక న్యాయస్థానము అతనిని చెల్లించుమని ఉత్తరువు చేసిన ఇతర మొత్తమును, చెల్లించని యెడల, డిక్రీ ఈయబడిన అదే దావాలో విక్రేత లేక కౌలుదాత ఆ కాంట్రాక్టు త్రోసివేతకై దరఖాస్తు పెట్టవచ్చును; మరియు అట్టి దరఖాస్తుపై, న్యాయస్థానము ఉత్తర్వుద్వారా, ఆ సందర్భములో న్యాయమును చేకూర్చు విధముగా, వ్యతిక్రమణము చేసిన పక్షకారునకు సంబంధించినంత మేరకుగాని, సంపూర్ణముగ గాని, ఆ కాంట్రాక్టును త్రోసివేయవచ్చును;

స్థిరాస్తియొక్క విక్రయములేక కౌలుకొరకైన ఏ కాంట్రాక్టుల నిర్దిష్ట నిర్వర్తనమునకై డిక్రీ ఈయబడినదో ఆ కాంట్రాక్టులను కొన్ని పరిస్థితులలో త్రోసివేయుట.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద కాంట్రాక్టు త్రోసివేయబడినప్పుడు, న్యాయస్థానము—

(ఏ) కొనుగోలుదారు, లేక కౌలుదారు, ఆ కాంట్రాక్టు క్రింద ఆస్తి స్వాధీనమును పొందియున్నచో, ఆ ఆస్తిని విక్రేతకు లేక కౌలుదాతకు తిరిగి స్వాధీనము చేయవలసినదిగా ఆదేశించవలెను; మరియు

(బి) కొనుగోలుదారు, లేక కౌలుదారు అట్లు స్వాధీనమును పొందిన తేదీనుండి ఆస్తిని విక్రేతకు, లేక కౌలుదాతకు తిరిగి స్వాధీనము చేయువరకు, ఆ ఆస్తికి సంబంధించి ప్రాప్తించిన భాటకములను, లాభములను, విక్రేతకు, లేక కౌలుదాతకు చెల్లింపవలెననియు, ఆ సందర్భములో న్యాయము చేకూర్చుటకుగాను అట్లు అవసరమైనచో, కొనుగోలుదారుచే, లేక కౌలుదారుచే ఆ కాంట్రాక్టు విషయములో బయానా ధనముగా, లేక, డిపాజిటుగా చెల్లింపబడిన ఏదేని మొత్తమును వాపసు చేయవలెననియు, ఆదేశించవచ్చును.

(3) కొనుగోలుదారు, లేక కౌలుదారు, డిక్రీ క్రింద తనను చెల్లింపవలసినదిగా ఉత్తరువు చేయబడిన క్రయ ధనమును, లేక ఇతర మొత్తమును ఉపపరిచ్ఛేదము (1) లో నిర్దేశింపబడిన కాలావధిలో చెల్లించినచో, అదే దావాలో పెట్టుకొనిన దరఖాస్తుపై కొనుగోలుదారుకు, లేక కౌలుదారుకు, అతనికి హక్కుగల అదనపు పరిహారముతోపాటు సముచిత సందర్భములలో, ఈ క్రింద తెలిపిన పరిహారములనన్నిటినైనను, లేక వాటిలో దేనినైనను న్యాయస్థానము ఇప్పించవచ్చును; అవేవనగా—

(ఎ) విక్రేత, లేక కౌలుదాత సముచితమైన హస్తాంతరణ పత్రమును లేక కౌలును వ్రాసియిచ్చుట;

(బి) అట్టి హస్తాంతరణ పత్రమును, లేక కౌలును, వ్రాసియిచ్చిన మీదట, ఆస్తి స్వాధీనమును, లేక విభాజనముతోపాటు విడిగా స్వాధీనమును అప్పగించుట;

(4) ఈ పరిచ్ఛేదము క్రింద క్లెయిము చేయదగు ఏ పరిహారము విషయములోనైనను, సందర్భానుసారముగా, విక్రేత, కొనుగోలుదారు, కౌలుదాత లేక కౌలుదారుచే విడిగా దావా ఎట్టిదియు తేబడరాదు;

(5) ఈ పరిచ్ఛేదము క్రింద ఏవేని చర్యలకగు ఖర్చులు న్యాయస్థాన వివేచనాధీనమైయుండును.

నిర్దిష్టనిర్వర్తనమునకైన దావాలో త్రోసివేతకై వైకల్పికముగ ప్రార్థన.

29. వాది లిఖితపూర్వకమైన కాంట్రాక్టుయొక్క నిర్దిష్ట నిర్వర్తనమునకై దాఖలు చేయు దావాలో, ఆ కాంట్రాక్టును నిర్దిష్టముగా అమలుపరచ వీలులేనిచో ఆ కాంట్రాక్టును త్రోసివేసి రద్దు చేయుటకై అప్పగించవలసినదని, వైకల్పికముగా ప్రార్థించవచ్చును, మరియు న్యాయస్థానము ఆ కాంట్రాక్టును నిర్దిష్టముగా అమలుపరచుటకు నిరాకరించినచో, దానిని త్రోసివేయుమనియు, అప్పగించవలసినదనియు తదనుసారముగ ఆదేశించవచ్చును.

త్రోసివేత యొసగించిన పక్షకారులను న్యాయముగా ప్రవర్తింపుమని న్యాయస్థానము ఆదేశించవచ్చును.

30. కాంట్రాక్టును త్రోసివేయుచు న్యాయనిర్ణయము చేసిన మీదట అట్టి పరిహారమును పొందిన పక్షకారును, తనకు అన్యపక్షకారు నుండి ప్రాప్తించిన లాభమును దేనినైనను, వీలైనంత వరకు, అతనికి తిరిగి ఇచ్చివేయవలసినదిగాను, మరియు న్యాయము చేకూర్చుటకు అవసరమైన ఏదేని నష్టపరిహారమును అతనికి ఈయవలసినదిగాను, న్యాయస్థానము ఆదేశించవచ్చును.

## అధ్యాయము—5

## లిఖిత పత్రములను రద్దుచేయుట

రద్దుచేయుటకు ఎప్పుడు ఉత్తరువు ఈయవచ్చును.

31. (1) ఏవ్యక్తి విషయమున ఏదేని లిఖితపత్రము చెల్లనిదై లేక చెల్లకుండ చేయదగినదై యుండునో ఆ లిఖితపత్రమును అట్లే వదలినచో అది తనకు తీవ్రమైన హానిని కలుగజేయవచ్చునని ఆ వ్యక్తి సహేతుకముగ భయపడుచో అది చెల్లనిదని లేక చెల్లకుండ చేయదగినదని న్యాయ నిర్ణయముచేయుమని దావా వేయవచ్చును; మరియు న్యాయస్థానము తన వివేచనానుసారము అట్లు న్యాయ నిర్ణయము చేసి దానిని అప్పగించుకొనుటకును, రద్దు చేయుటకును, ఉత్తరువు నీయవచ్చును.

(2) ఆ లిఖితపత్రము భారత రిజిస్ట్రీకరణ చట్టము, 1908 (1908 లోని 16 వ చట్టము) క్రింద రిజిస్టరు చేయబడి యుండినయెడల, న్యాయస్థానము తన డిక్రీయొక్క నకలును, ఆ లిఖితపత్రము ఏ అధికారి కార్యాలయములో అట్లు రిజిస్టరు చేయబడియుండెనో ఆ అధికారికి కూడ పంపవలెను; మరియు అట్టి అధికారి తన పుస్తకములలో నున్న ఆ లిఖితపత్రపు నకలుపై అది రద్దు చేయబడిన విషయమును వ్రాసి ఉంచవలెను.

ఏ లిఖితపత్రములను భాగతః రద్దుచేయవచ్చును.

32. లిఖితపత్రము వేరువేరు హక్కులకు, లేక వేరువేరు బాధ్యతలకు, సాక్ష్యమైనదగుచో న్యాయస్థానము, సముచిత సందర్భములో, దానిని భాగతః రద్దుచేసి లిఖితపత్రమునందు మిగిలిన దానిని అమలునందుండనీయవచ్చును.

**33.** (1) లిఖితపత్రిమును రద్దుచేయుచు న్యాయ నిర్ణయముచేసిన మీదట, అట్టి పరిహారమును పొందిన పక్షకారును అన్యపక్షకారునుండి అతనికి ప్రాప్తించిన లాభమును, వీలైనంతవరకు, తిరిగి ఇచ్చివేయవలసినదిగాను, మరియు న్యాయము చేకూర్చుటకై వలసిన ఏదేని నష్టపరిహారమును అన్య పక్షకారునకు ఈయవలసినదిగాను, న్యాయస్థానము ఆదేశించవచ్చును.

**లిఖితపత్రమును రద్దుచేసినప్పుడు, లేక అది చెల్లదనిగాని చెల్లకుండ చేయదగినదనిగాని చేసిన ప్రతిఘటన సఫలమైనప్పుడు లాభమును తిరిగి ఇప్పించుటకు లేక నష్ట పరిహారమును ఇప్పించుటకు అధికారము.**

(2) ప్రతివాది ఏ దావాలోనైనను,—

(ఏ) తనపై అమలుపరచవలసినదని కోరబడినట్టి లిఖిత పత్రము చెల్లకుండ చేయదగినదను ఆధారముపై ప్రతిఘటించి ఆ దావాలో సఫలుడైన యెడల, ఆ లిఖిత పత్రిము క్రింద ఇతర పక్షకారునుండి ఏదేని లాభము అతడు పొందియుండినచో, వీలైనంత వరకు, ఆ పక్షకారునకు, అట్టిలాభమును తిరిగి ఈయవలసినదిగాను, లేక దానికి నష్ట పరిహారమును ఈయవలసినదిగాను, అతనిని న్యాయస్థానము ఆదేశించవచ్చును.

(బి) తనపై అమలు పరచవలసినదని దావాలో కోరబడినట్టి కరారు, భారత కాంట్రాక్టు చట్టము, 1872 (1872 లోని 9వ చట్టము) యొక్క 11వ పరిచ్ఛేదము క్రింద తాను కాంట్రాక్టుచేయుటకు సమర్థుడను కానను కారణమువలన చెల్లనిదను ఆధారముపై ప్రతిఘటించి ఆ దావాలో సఫలుడైన యెడల, ఆ కరారు క్రింద ఇతర పక్షకారునుండి ఏదేని లాభమును అతడు పొందియుండినచో తనకుగాని, తన సంపదకుగాని చేకూరిన అట్టి లాభమును వీలైనంతవరకు, అట్టి పక్షకారునకు తిరిగి ఈయవలసినదిగా అతనిని న్యాయస్థానము ఆదేశించవచ్చును.

## అధ్యాయము-6

## ప్రఖ్యానాత్మక డిక్రీలు

34. ఏదేని శాసనిక హైసీయతునుగాని ఆస్తికి సంబంధించి ఏదేని హక్కునుగాని కలిగియున్న ఎవరేని వ్యక్తి అట్టి హైసీయతుగాని హక్కుగాని అతనికి లేదనునట్టి లేక లేదనుటకు హితబద్ధుడైనట్టి ఏ వ్యక్తిపైనైనను దావా దాఖలు చేయవచ్చును, మరియు న్యాయస్థానము తన వివేచనానుసారము, అతడట్లు హైసీయతునుగాని హక్కునుగాని కలిగియున్నాడని ఆ దావాలో ప్రఖ్యానముచేయవచ్చును; వాది అట్టిదావాలో అదనపు పరిహారమును దేనినైనను అడుగనక్కర లేదు:

ప్రతిపత్తి లేక హక్కుల ప్రఖ్యానము విషయములో న్యాయస్థానము యొక్క వివేచన.

అయితే, కేవలము హక్కుమూలపు ప్రఖ్యానమునుగాక వాది అదనపు పరిహారమును కోరగలిగియుండియు, అట్లు కోరని యెడల, ఏ న్యాయస్థానమైనను అట్టి ప్రఖ్యానమును దేనినైనను చేయరాదు.

విశదీకరణము:—ఏదేని ఆస్తియొక్క ట్రస్టీ, ఎవరు వస్తుతః ఉండి ఉన్నచో అతనికి తాను ట్రస్టీగా యుండియుండెడివాడో, వస్తుతః లేని అట్టి వ్యక్తి యొక్క హక్కుమూలమునకు భంగకరమగు హక్కుమూలమును లేదనుటకు "హితబద్ధుడైనట్టి వ్యక్తి" అగును.

**35.** ఈ అధ్యాయము క్రింద చేసిన ప్రఖ్యానము, దావా పక్షకారులను, ఆయా పక్షకారులద్వారా క్లెయిముచేయు వ్యక్తులను, మరియు ఎవరేని పక్షకారులు ట్రస్టీలైన యెడల, ప్రఖ్యానపు తేదీ నాటికి వస్తుతః ఉండుచో ఏ వ్యక్తులకొరకు, అట్టి పక్షకారులు ట్రస్టీలుగా ఉండియుండెడివారో ఆ వ్యక్తులను మాత్రమే బాధ్యతకు గురిచేయును.

ప్రఖ్యానము యొక్క ప్రభావము.

## భాగము-3

## నివారక పరిహారము

## అధ్యాయము-7

## వ్యాదేశములను గూర్చి సాధారణ విషయములు

**36.** నివారక పరిహారము న్యాయస్థానపు వివేచనానుసారము, తాత్కాలిక లేక శాశ్వత వ్యాదేశముద్వారా మంజూరు చేయబడుచుండును.

నివారక పరిహారము ఎట్లు మంజూరు చేయబడును.

తాత్కాలిక మరియు శాశ్వత వ్యాదేశములు

37. (1) తాత్కాలిక వ్యాదేశములు నిర్దిష్ట కాలమువరకుగాని, న్యాయస్థానము మరల ఉత్తరువు చేయువరకుగాని, కొనసాగునట్టివై దావాయొక్క ఏ దశలోనైనను మంజూరు చేయబడదగినవై మరియు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 (1908 లోని 5వ చట్టము) చే క్రమబద్ధము చేయబడినవై యుండును.

(2) శాశ్వత వ్యాదేశమును, దావా ఆకర్ణన సమయమున మరియు దావా గుణాగుణములను గమనించి చేయబడిన డిక్రీ ద్వారా మాత్రమే మంజూరు చేయవచ్చును, తద్వారా వాది హక్కులకు ప్రతికూలముగా నుండునట్టి హక్కు తనకు గలదని చెప్పరాదనిగాని అట్టి కార్యమును చేయరాదనిగాని, ప్రతివాదిని శాశ్వతముగా ఆజ్ఞాపించవచ్చును.

## అధ్యాయము-8

## శాశ్వత వ్యాదేశములు

శాశ్వత వ్యాదేశము ఎప్పుడు మంజూరు చేయబడును

38. (1) ఈ అధ్యాయములోగల లేక దానిచే నిర్దేశింపబడిన ఇతర నిబంధనలకు లోబడి, వాదిపట్ల అభివ్యక్తముగాగాని, గర్భితముగాగాని ఉన్న ఏదేని బాధ్యతయొక్క భంగమును నివారించుటకు అతనికి శాశ్వత వ్యాదేశమును మంజూరు చేయవచ్చును.

(2) అట్టి ఏదేని బాధ్యత కాంట్రాక్టునుండి ఉత్పన్నమైనప్పుడు, న్యాయస్థానము అధ్యాయము-2 లోని నియమములను, మరియు నిబంధనలను పాటించవలెను.

(3) వాదికి ఆస్తిపైగల హక్కునుగాని వాది ఆస్తిని భుక్తపరచుకొనుటకు గాని ప్రతి వాది అక్రమించినపుడు, లేక అక్రమింతునని బెదిరించినపుడు, న్యాయస్థానము, ఈ క్రింది సందర్భములలో, శాశ్వత వ్యాదేశమును ఈయవచ్చును; అవేవనగా—

(ఎ) ప్రతివాది వాదికొరకు ఆస్తికి ట్రస్టీగా ఉన్న యెడల;

(బి) అక్రమణమువలన కలుగు, లేక కలుగగల, వాస్తవిక నష్టమును నిర్ధారణ చేయుటకు ప్రమాణమేదియు లేనియెడల;

(సి) అక్రమణమునకు ధనరూప పరిహారము చాలినంత పరిహారము కానిదైనయెడల ;

(డి) న్యాయిక చర్యా బాహుళ్యమును నివారించిటకు వ్యాదేశము అవశ్యకమైనయెడల ;

ఆజ్ఞాపక వ్యాదేశములు.

39. ఏదేని బాధ్యతయొక్క భంగమును నివారించుటకు న్యాయస్థానము అమలు పరచగలిగిన కొన్ని కార్యములను బలవంతముగా నిర్వర్తింపజేయుట ఆవశ్యకమైనపుడు న్యాయస్థానము తన వివేచనానుసారము ఫిర్యాదుకు గురియైన భంగమును నివారించుటకును వలసిన కార్యములను బలవంతముగ నిర్వర్తింపజేయుటకును కూడ వ్యాదేశమును మంజూరు చేయవచ్చును.

వ్యాదేశమునకు బదులుగా లేక అదనముగా నష్ట పరిహారము

40. (1) వాది, 38వ పరిచ్ఛేదము క్రింద శాశ్వత వ్యాదేశము కొరకు లేక 39వ పరిచ్ఛేదము క్రింద అజ్ఞాపక వ్యాదేశముకొరకు వేసిన దావాలో, అట్టి వ్యాదేశమునకు అదనముగాగాని దానికి బదులుగాగాని, నష్టపరిహారమును క్లెయిము చేయవచ్చును ; మరియు న్యాయస్థానము, సబబని తలచినచో, అట్టి నష్టపరిహారమును ఇప్పించవచ్చును.

(2) నష్టపరిహారమును, వాది తన దావా పత్రములో ఒక పరిహారముగా క్లెయిము చేసిననేతప్ప, అట్టి పరిహారమును ఈ పరిచ్ఛేదము క్రింద మంజూరు చేయరాదు:

అయితే దావా పత్రములో అట్టి నష్టపరిహారము క్లెయిము చేసియుండనియెడల, అందు అట్టి క్లెయిమును చేర్చుటకై దావాపత్రమును సవరించుటకు ఆ చర్యయొక్క ఏ దశలోనైనను, న్యాయస్థానము న్యాయసంగతమైన షరతులపై, వాదికి అనుమతినీయవలెను.

(3) వాదిపట్లగల బాధ్యతయొక్క భంగమును నివారించుట కొరకు వేసిన దావాను కొట్టివేయుట, అట్టి భంగమునకై నష్టపరిహారమునకు దావావేయుటకు వాదికి గల హక్కును అడ్డగించును.

41. ఈ క్రింది సందర్భములలో వ్యాదేశము మంజూరు చేయబడరాదు :— వ్యాదేశము ఎప్పుడు నిరాకరింపబడును.

(ఎ) చర్యా బాహుళ్య నివారణకు అట్టి అవరోధము ఆవశ్యకమైననే తప్ప, ఏ దావాలో వ్యాదేశము కోరబడినదో ఆ దావాను దాఖలు చేసిన సమయమున జరుగుచున్న న్యాయిక చర్యను జరిపించకుండ ఏ వ్యక్తినైనను అవరోధించుటకు ;

(బి) ఏ న్యాయస్థానమునుండి వ్యాదేశము కోరబడినదో ఆ న్యాయస్థానమునకు అధీనస్థము కాని న్యాయస్థానములో ఏ చర్యనైనను ప్రారభించకుండ లేక జరిపించకుండ, ఏ వ్యక్తినైనను అవరోధించుటకు ;

(సి) ఏదేని శాసన నిర్మాణ మండలికి విన్నవించుకొనకుండ ఏ వ్యక్తినైనను అవరోధించుటకు ;

(డి) నేర విషయములో ఏదేని చర్యను ప్రారంభించకుండ, లేక జరిపించకుండ ఏ వ్యక్తినైనను అవరోధించుటకు ;

(ఇ) నిర్దిష్టముగా నిర్వర్తనమును అమలుచేయించ రానట్టి కాంట్రాక్టు భంగమును నివారించుటకు ;

(ఎఫ్) న్యూసెన్సు అను ఆధారముపై సహేతుకముగ న్యూసెన్సు అగునని స్పష్టముకానటువంటి కార్యమును నివారించుటకు ;

(జి) వాది మౌనాంగీకారముతో కొనసాగుచున్న భంగమును నివారించుటకు ;

(హెచ్) ట్రస్టుకు భంగము కలుగు సందర్భములో తప్ప సమానమైన ప్రభావముగల పరిహారమును నిశ్చయముగ, ఏదేని ఇతర సామాన్య చర్యాపద్ధతిద్వారా పొందగలిగి యున్నప్పుడు ;

(ఐ) వాది, లేక అతని ఏజెంట్లు యొక్క నడవడి న్యాయస్థానపు సహాయమును పొందుటకు అతనికి అర్హత లేకుండ చేయునదై ఉన్నప్పుడు ;

(జె) ఆ విషయములో వారికి వ్యక్తిగత హితము లేనప్పుడు.

42. 41వ పరిచ్ఛేదముయొక్క ఖండము (ఇ) లో [1]ఏమియున్నప్పటికిని, కాంట్రాక్టు ఒకానొక కార్యమును చేయుటకైన సకారాత్మకమైన కరారుతోను ఒకానొక కార్యమును చేయకుండుటకైన, అభివ్యక్తమైన లేక గర్భితమైన నకారాత్మకమైన కరారుతోను కూడియున్నపుడు, సకారాత్మకమైన కరారుయొక్క నిర్దిష్ట నిర్వర్తనమును న్యాయస్థానము బలవంతపెట్టిచేయించలేని పరిస్థితి, నకారాత్మక కరారు యొక్క నిర్వర్తనమునకు వ్యాదేశమును మంజూరు చేయుటనుండి న్యాయ స్థానమును వారించదు : నకారాత్మకమైన కరారును నిర్వర్తించుటకు వ్యాదేశము

అయితే, వాది ఆ కాంట్రాక్టును ఆ విషయమున తనకు బాధ్యత యున్న మేరకు నిర్వర్తించియుండవలెను.

1[ × × × × × × × ]

వి. ఎస్. రమాదేవి,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.

---

పరిచ్ఛేదములు 43, 44 1974లోని 56వ చట్టము, అనుసూచి–1. పరిచ్ఛేదము 2చే లుప్తము చేయబడినవి.

# తప్పొప్పుల పట్టిక

## నిర్దిష్ట పరిహార చట్టము, 1963

| క్రమ సంఖ్య | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1. | 6 (4) | 1 | ఎ వ్యక్తి కైనను | ఏ వ్యక్తికైనను |
| 2. | 8 (ఏ) | 1 | వారియొక్క | వాదియొక్క |
| 3. | 9 | 1 | కంట్రాక్టు | కాంట్రాక్టు |
| 4. | 10 | (i) | కాజాలదనియు; | కాజాలదనియు; మరియు |
| | విశదీకరణము | | | |
| 5. | ,, | (ii) (ఏ) | లేక వారికి | లేక వాదికి |
| 6. | 12 (2) | 1 | పక్షకారో రు | పక్షకారొకరు |
| 7. | 12 (3) (బి) (i) | 6 | చెల్లించియుంచినచో | చెల్లించియుండినచో |
| 8. | 13 (1) | 3 | కంట్రాక్టు | కాంట్రాక్టు |
| 9. | 13 (1) | 3 | ఈ అధ్యాయములోని ఇతర నిబంధనలకు లోబడి ; | (ఈ అధ్యాయములోని ఇతర నిబంధనలకులోబడి) |
| 10. | 13 (1) (సీ) | 2 | మొత్తముకు | మొత్తమునకు |
| 11. | ,, ,, | 6 | కొనుగోలువారు | కొనుగోలుదారు |
| 12. | 15 మారిను శీర్షిక | 1 | నిర్దిష | నిర్దిష్ట |
| 13. | 15 (ఇ) | 2 | ప్రసంవితమైయుండి | ప్రసంవిదమైయుండి |
| 14. | 15 (ఎఫ్) | 3 | హక్కుదాగు | హక్కుదారు |
| 15. | 16 మార్జిను శీర్షిక | 2 | వైయుక్తికమైన | వైయక్తికమైన |
| 16. | 17 (1) (బీ) | 2 | పూర్తిచేయుటకు షకారులచే | పూర్తిచేయుటకు పక్షకారులచే |
| 17. | 21 | 3 | అడ్డురారు. | అడ్డురాదు. |
| | విశదీకరణము | | | |
| 18. | 24 | 3 | భంగమునకు గాని | భంగమునకు |
| 19. | 29 | 2 | కాంట్రాకును | కాంట్రాక్టును |
| 20. | 37 మార్జిను శీర్షిక | 1 | సురియు | మరియు |